నమస్తే తెలంగాణ
నిజామాబాద్, శనివారం 19 అక్టోబర్ 2024
SATURDAY, OCTOBER 19, 2024

పకడ్బందీగా గ్రూప్ పరీక్షలు

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, అధికారులు

కామారెడ్డి రూరల్, అక్టోబర్ 18 : జిల్లాలో గ్రూప్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తూ సన్నద్ధం కావాలని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి అన్నారు. గ్రూప్ పరీక్షల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. నవంబర్ 17, 18వ తేదీల్లో నిర్వహించే గ్రూప్-3 పరీక్షలు, డిసెంబర్ 15, 16వ తేదీల్లో నిర్వహించే గ్రూప్-2 పరీక్షల నిర్వహణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టర్లకు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ మాట్లాడుతూ.. గ్రూప్-3 పరీక్షలకు 20 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. 8,300 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఇందుకోసం అవసరమైన అన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, డీఎస్పీ నాగేశ్వర్‌రావు, రీజినల్ కోఆర్డినేటర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఇరిగేషన్ కార్యాలయం ఎదుట అర్ధనగ్న ప్రదర్శన

అర్ధనగ్న ప్రదర్శన నిర్వహిస్తున్న జగన్‌రెడ్డి

నాగిరెడ్డిపేట, అక్టోబర్ 18: పోచారం ప్రధాన కాలువకు ఆనుకొని ఉన్న ఖాళీ స్థలాన్ని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పోచారం గ్రామానికి చెందిన జగన్‌రెడ్డి శుక్రవారం నిరసన వ్యక్తం చేశాడు. స్థానిక ఇరిగేషన్ కార్యాలయం ఎదుట ఆయన అర్ధనగ్నంగా నిరసన నిర్వహించాడు. నీటి పారుదల శాఖ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోచారం గ్రామ శివారులోని ప్రధానకాలువను ఆనుకొని ఉన్న భూమిని ఒకరు కబ్జా చేసి సాగు చేసుకుంటున్నట్లు ఆరోపించారు. ఈ విషయమై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈ విషయమై తెలుసుకునేందుకు కార్యాలయానికి వస్తే అధికారులు సమాధానం చెప్పకుండా వెళ్తున్నారన్నారు. దీంతో కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ విషయంపై నీటి పారుదల శాఖ డీఈఈ వెంకటేశ్వర్లును వివరణ కోరగా.. ఇదే విషయమై గతంలో ఫిర్యాదు వస్తే విచారణ చేపట్టి, కబ్జా చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఇప్పుడు ఫిర్యాదు చేసిన స్థలాన్ని పరిశీలించి, కబ్జా నిజమని తేలితే కేసు నమోదు చేస్తామని తెలిపారు.

జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు రాష్ట్రస్థాయి గుర్తింపు

కామారెడ్డి రూరల్, అక్టోబర్ 18 : కామారెడ్డి బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు రాష్ట్రస్థాయి గుర్తింపు వచ్చిందని బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నిట్టు వేణుగోపాల్‌రావు తెలిపారు. జిల్లా కేంద్రంలోని బ్యాడ్మింటన్ హాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 16వ తేదీన బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పుల్లెల గోపీచంద్.. జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు గుర్తింపు పత్రం అందజేశారని తెలిపారు. జిల్లా నుంచి క్రీడాకారులు పోటీల్లో పాల్గొంటే వారికి గుర్తింపు వస్తుందని, రాబోయే రోజుల్లో క్రీడల కోటాలో ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో జిల్లాలోని క్రీడాకారులు రాణించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మహిపాల్ జైన్, కార్యదర్శి సురేశ్, సందీప్‌గౌడ్, ముప్పారపు ఆనంద్, సంతోష్ పాల్గొన్నారు.

పోచారం, కాసులను కలిసిన టీఎన్జీవోస్

బాన్సువాడలో పోచారం, బాల్‌రాజ్‌ను కలిసిన టీఎన్జీవోస్ ఉద్యోగ సంఘం జిల్లా శాఖ సభ్యులు

బాన్సువాడ, అక్టోబర్ 18 : పట్టణంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్‌ను కామారెడ్డి జిల్లా టీఎన్జీవోస్ ఉద్యోగ సంఘం జేఏసీ ప్రతినిధులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్ రెడ్డి, కోశాధికారి దేవరాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్ కుమార్, కామారెడ్డి అర్బన్ కార్యదర్శి శివకుమార్, బాన్సువాడ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి అజీముద్దీన్, కార్యదర్శి అబ్దుల్ రజాక్, ఉపాధ్యక్షుడు రవి, సుభాష్, బాన్సువాడ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న డీఈవో రాజు

బాన్సువాడ రూరల్, అక్టోబర్ 18 : పదో తరగతి వార్షిక పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో రాజు ఉపాధ్యాయులకు సూచించారు. బాన్సువాడ మండలంలోని దేశాయిపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు, విద్యార్థుల సంఖ్య తదితర అంశాలపై ఆరా తీశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బోధించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాలకు వచ్చిన డీఈవోను ఉపాధ్యాయులు సన్మానించారు.

మాదిగలకు అన్యాయం చేస్తే పుట్టగతులుండవు

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు సత్తిగారి లక్ష్మి

బాన్సువాడ, అక్టోబర్ 18 : మాదిగలకు అన్యాయం చేసిన వారికి పుట్టగతులుండవని, ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచించాలని ఎమ్మార్పీఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు సత్తిగారి లక్ష్మి అన్నారు. బాన్సువాడలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఎమ్మార్పీఎస్ జిల్లా, అనుబంధ సంఘాలు ఎంఎస్ఎఫ్, ఎంఎస్పీ సంఘాల నాయకులతో కలిసి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు బాల్‌రాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణను స్వాగతిస్తున్నామని, వర్గీకరణను అమలు చేయడంలో ప్రభుత్వం ముందుంటుందని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు మాదిగలను మోసం చేస్తున్నాడని అన్నారు. మాలలకు తలొగ్గిన సీఎం.. ఇటీవల డీఎస్సీ ద్వారా సుమారు 11 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం అన్యాయమని అన్నారు. రేవంత్‌రెడ్డి డిసెంబర్ 1 నాటికి ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని, లేదంటే మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శులు వెంకట్రాములు, పద్మారావు, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సాయి, ఎంఎస్పీ జిల్లా నాయకులు పురుషోత్తం, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు యాదగిరి, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గాల ఇన్‌చార్జిలు సాయికుమార్, ఎల్లయ్య, కాశీరాం, సాయిలు, మోహన్, బాలయ్య, శ్రీనివాస్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

రాజంపేట, అక్టోబర్ 18 : రాజంపేట మండలం ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలో బస్వన్నపల్లి, ఆర్గొండ, కొండాపూర్, గుండారం గ్రామాల్లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆదేశాల మేరకు 18 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను నాయకులు ఇంటి వద్దకు వెళ్లి శుక్రవారం అందజేశారు. తహసీల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో రాజేశం, ఎంపీవో రఘురాం, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణీత్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు సల్మాన్, గ్రామ అధ్యక్షుడు, నాయకులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

బాన్సువాడ రూరల్, అక్టోబర్ 18 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి రైతులకు సూచించారు. బోర్లం సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజుతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు సరిపడా గన్నీబ్యాగులు సిద్ధంగా ఉన్నాయని, తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా కావాల్సిన లారీలను అందుబాటులో అధికారులు ఉంచారని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు సంగ్రాం నాయక్, సొసైటీ కార్యదర్శి సురేందర్, ఏఈవో రాణి, బాన్సువాడ సొసైటీ అధ్యక్షుడు ఎర్వాల కృష్ణారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ నెర్రె నర్సింహులు, నాయకులు సురేశ్ గుప్తా, దొడ్ల వెంకట్రాంరెడ్డి, మోహన్‌నాయక్, నారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సతీశ్‌గౌడ్, సాయిలు, పర్వంరెడ్డి, శ్రీనివాస్, సయ్యద్ జలీల్, అమీన్, సాయిలు, రైతులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

లింగంపేట/పెద్దకొడప్‌గల్, అక్టోబర్ 18 : లింగంపేట మండలంలోని శెట్పల్లిసంగారెడ్డి సహకార సంఘం పరిధిలోని పోల్కంపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు, లింగంపేట సహకార సంఘం పరిధిలోని ఐలాపూర్, శెట్పల్లి, అయ్యపల్లి గ్రామాల్లో సహకార సంఘం చైర్మన్ దేవేందర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సహకార సంఘాల సీఈవోలు శ్రీనివాస్, పెంటయ్యతోపాటు డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు. పిట్లం మండలంలోని చిల్లర్గి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రాంపూర్, గౌరారం, గౌరారం తండా, బండపల్లి, మద్దెల్‌చెర్వు, బొల్లక్‌పల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధ్యక్షుడు శపథంరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పిట్లం క్లస్టర్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ మురళీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కరెంటు షాక్‌తో వ్యక్తి మృతి

బాన్సువాడ, అక్టోబర్ 18 : నిజాంసాగర్ మండలం సింగితం గ్రామానికి చెందిన మిల్లి సాయిలు(45) కరెంట్ షాక్‌తో మృతి చెందాడని పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మిల్లి సాయిలు, చిట్యాల సాయిలు, గూల మైశాబోయి కలిసి కోటయ్య కుంట చెరువులో గురువారం రాత్రి చేపలు పట్టేందుకు వెళ్లారు. చెరువు కట్ట పక్కనే సయ్యద్ మంజూర్ అనే రైతు పంటపొలం ఉన్నది. పందుల బెడద నుంచి పొలాన్ని కాపాడుకునేందుకు పంటపొలం చుట్టూ కరెంటు తీగలు ఏర్పాటు చేశాడు. చేపల వేటకు వెళ్లిన మిల్లిసాయిలు, చిట్యాల సాయిలు, గూల మైశాబోయి చెరువులో వల వేసి ఒడ్డుకు వెళ్లే సమయంలో కరెంట్ వైర్లు తగిలి మిల్లి సాయిలు మృతి చెందాడు. చిట్యాల సాయిలు, మైశాబోయిలు తమపై అభాండం పడుతుందేమోనని మిల్లి సాయిలు మృతదేహాన్ని చెరువు కట్ట పక్కనే ఉన్న మంజూర్ పంటపొలాం వద్దకు చేర్చారు. పోలీసులకు సమాచారం తెలిసి గ్రామానికి వచ్చి, నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పట్టణ ఎస్‌హెచ్‌వో అశోక్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

పశువులకు వ్యాధి నివారణ టీకాలు

కామారెడ్డి రూరల్, అక్టోబర్ 18 : కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలో 18 గేదెలకు గర్భకోశ వ్యాధి చికిత్సలు, 46 గేదెలకు (ఎఫ్ఎండీ) గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యుడు రవికిరణ్ తెలిపారు. కార్యక్రమంలో డెయిరీ అధ్యక్షుడు రాంరెడ్డి, నారాయణరెడ్డి, బాలకిషన్ గౌడ్, రాజిరెడ్డి, రాజయ్య, బాల్‌రాజు, పశువైద్య సిబ్బంది మోహిన్‌పాషా, నరేశ్, రైతులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో కానిస్టేబుల్ మృతి

గులపల్లి సురేశ్

బాన్సువాడ, అక్టోబర్ 18 : బీర్కూర్ మండల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అనారోగ్యంతో మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. బాన్సువాడలోని సాయికృప నగర్‌కు చెందిన గులపల్లి సురేశ్ బీర్కూర్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. సురేశ్ అనారోగ్యంతో నెల రోజుల నుంచి సెలవులో ఉన్నాడు. ఆయన ఆరోగ్యం క్షీణించడంతో చికిత్స నిమిత్తం శుక్రవారం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కామారెడ్డి రూరల్, అక్టోబర్ 18 : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో డబ్బులు పోయినట్లు రిజిస్టర్ అయిన 16 సైబర్ క్రైమ్ కేసుల్లో జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు రూ.1,70,779 బాధితుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఎవరైనా సైబర్ క్రైంకు గురైతే 1930, 100 నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని పట్టణ సీఐ తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

రాకేశ్(ఫైల్)

లింగంపేట (తాడ్వాయి), అక్టోబర్ 18: తాడ్వాయికి చెందిన మరాఠి రాకేశ్ (27) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. కొంత కాలంగా తీవ్ర కడుపునొప్పితో బాధపడుతున్న రాకేశ్ గత నెల 4వ తేదీని పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. అతడిని కుటుంబీకులు ఎల్లారెడ్డిపేటలోని ప్రైవేటు దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి తండ్రి రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

కనబడుట లేదు

MD.షాబుద్దీన్ (సొహైల్)
సిద్దిపేట
మెరూన్ కలర్ ప్యాంటు, చెక్స్ షర్టు ధరించి, చామనఛాయ కలర్, మతిస్థిమితం లేని వ్యక్తి తేది: 14-10-2024న ఉ॥ ఇర్కోడ్ దర్గా నుండి కనబడకుండా వెళ్లినాడు. కావున ఇట్టి వ్యక్తి ఎవరికైనా కనబడినచో దయచేసి క్రింది నెంబర్‌కు ఫోన్ చేయగలరని మనవి.
98485 50228 / 9963702290

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

SITE FOR SALE

★EAST ఫేసింగ్ 40ft Road గా గల 158 చదరపు గజముల స్థలం అమ్మకమునకు కలదు. హౌసింగ్‌బోర్డ్ బృందావన్ కాలనీ, కామారెడ్డి సెల్: 9618126122, 7981741155
NTZ-334409

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

గ్రామ సభలు నిర్వహించి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలి

ఎంపీడీవోలకు వినతిపత్రాల అందజేత

తాడ్వాయి, సదాశివనగర్‌లో ఎంపీడీవోలకు వినతిపత్రాలను అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

లింగంపేట(తాడ్వాయి),అక్టోబర్18: గ్రామ సభలను నిర్వహించి ఇందిరమ్మ గృహ కమిటీలను ఎన్నుకోవాలని బీఆర్ఎస్ నాయకులు ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీకి శుక్రవారం వినతి పత్రం అందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామ సభలు ఏర్పాటు చేసి కమిటీలు ఏర్పాటు చేశారని, ప్రస్తుతం కాంగ్రెస్ నాయకులు గ్రామ సభలు ఏర్పాటు చేయకుండా కమిటీలు ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. దీంతో అర్హులకు నష్టం వాటిల్లే అవకాశం ఉన్నదని తెలిపారు. ప్రభుత్వ జీవో ప్రకారం ఇందిరమ్మ కమిటీలు ఎన్నుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు అందజేసిన వినతిపత్రంలో కోరారు. ఎంపీడీవోను కలిసిన వారిలో సహకార సంఘం చైర్మన్, డీసీఎంఎస్ డైరెక్టర్ కపిల్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ముదాం నర్సింహులు, నాయకులు చంద్రారెడ్డి, రాజాగౌడ్, ప్రభాకర్‌రెడ్డి, సంగారావు, మహిపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ నాయకులు ఎంపిక చేసిన కమిటీలను ఆమోదించవద్దు..

రామారెడ్డి, అక్టోబర్ 18: కాంగ్రెస్ నాయకులు ఎంపిక చేసిన ఇందిరమ్మ కమిటీలను ఆమోదించవద్దని సదాశివనగర్ మండల బీఆర్ఎస్ నాయకులు ఎంపీడీవో సంతోష్‌కుమార్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ సభలు ఏర్పాటు చేసి ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలని, కానీ దొంగచాటుగా కాంగ్రెస్ నాయకులు కమిటీలు ఏర్పాటుచేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రభుత్వ పరంగా కమిటీలు ఏర్పాటు చేయాలని జీవో ఉన్నా.. కాంగ్రెస్ నాయకులు కమిటీలు ఏర్పాటుచేశారని, వాటిని ఆమోదించవద్దని ఎంపీడీవోను కోరారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్‌రావు, సొసైటీ చైర్మన్ కమలాకర్‌రావు, మాజీ సర్పంచ్ బద్దం శ్రీనివాస్, నాయకులు నరేందర్, నర్సారెడ్డి, కుమ్మరి లింగం, భూపతిరెడ్డి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి నుంచి ఉపాధ్యాయురాలిగా..

కృష్ణవేణిని సన్మానిస్తున్న ఎంపీడీవో ప్రభాకర్

నాగిరెడ్డిపేట, అక్టోబర్ 18: మండలంలోని అక్కంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన కృష్ణవేణి ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. దీంతో ఆమెను ఎంపీడీవో ప్రభాకర్, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం సన్మానించారు. ఉపాధ్యాయ వృత్తిలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మల్లికార్జున్, తిరుపతి, రమేశ్, మమత, వజన తదితరులు పాల్గొన్నారు. ఆమెకు మాజీ జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి కూడా శాలువా కప్పి సత్కరించారు.

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న మండల ప్రత్యేకాధికారి కిషన్

పెద్దకొడప్‌గల్, అక్టోబర్ 18: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని మండల ప్రత్యేకాధికారి కిషన్ అన్నారు. మండలంలోని కాస్లాబాద్ గ్రామాన్ని ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రెడ్డితో కలిసి ఆయన శుక్రవారం సందర్శించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంతోపాటు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల సంఖ్య, అందిస్తున్న పోషకాహారం వివరాలను టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. బాలింతలకు మధ్యాహ్న భోజనం సక్రమంగా అందించడం లేదని తెలిసిందని, మరోసారి ఇలా జరిగితే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ఎంపీడీవో హెచ్చరించారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి, రైతులకు ఇబ్బందులు లేకుండా తూకం వేయాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శివాజీ, జ్యోతి, రైతులు పాల్గొన్నారు.

మెంగారం అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ..

లింగంపేట, అక్టోబర్18: మండలంలోని మెంగారం గ్రామ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో నరేశ్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేశారు. చిన్నారులకు పోషకాహారం అందించాలని, వారి ఎత్తు, బరువులు పరీక్షిస్తూ ఉండాలని సూచించారు. అనంతరం మోతె గ్రామంలో నిర్వహించిన డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్నారు.

'102' సేవలను వినియోగించుకోవాలి

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 18: గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న 102 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని ఎల్లారెడ్డి ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్రమోహన్ అన్నారు. మండలంలోని మల్లయ్యపల్లి, సాతెల్లి, గండిమాసానిపేట్, బాలాజీనగర్ తండాల నుంచి పలువురు బాలింతలు, గర్భిణులను 102 అంబులెన్స్‌లో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా దవాఖానకు శుక్రవారం తీసుకెళ్లి పరీక్షలు చేయించారు. కార్యక్రమంలో అంబులెన్స్ సిబ్బంది మోహన్, సతీశ్ పాల్గొన్నారు.

ఏవోల బాధ్యతల స్వీకరణ

మద్నూర్/ నాగిరెడ్డిపేట, అక్టోబర్ 18: డోంగ్లి మండల వ్యవసాయాధికారి(ఏవో)గా శివకుమార్, నాగిరెడ్డిపేట ఏవోగా సాయికిరణ్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. నూతన మండలంగా డోంగ్లి ఏర్పడడంతో ప్రభుత్వం ఇక్కడ కొత్తగా వ్యవసాయాధికారిని నియమించడంతో ఆయన బాధ్యతలను చేపట్టారు. నాగిరెడ్డిపేట ఇన్‌చార్జి ఏవోగా వెంకట శివప్రసాద్ అదనపు బాధ్యతలను నిర్వహించగా.. ఆయన స్థానంలో సాయికిరణ్‌ను ఏవోగా నియమించారు. రైతులకు అందుబాటులో ఉంటూ సేవలను అందిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

ఎంబీబీఎస్ విద్యార్థికి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆర్థిక భరోసా

చెక్కును అందజేస్తున్న హరీశ్‌రెడ్డి

పెద్దకొడప్‌గల్, అక్టోబర్ 18: పిట్లం గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కట్ట హరీశ్‌రెడ్డి ఓ పేదింటి విద్యార్థికి అండగా నిలిచారు. ఇచ్చిన మాట ప్రకారం లక్షా 20వేల రూపాయల చెక్కును శుక్రవారం అందజేశారు. పెద్దకొడప్‌గల్ మండలంలోని పోచారం గ్రామానికి చెందిన పాల్కే కేతన్ గత సంవత్సరం నీట్‌లో ర్యాంక్ సాధించాడు. కానీ పేద కుటుంబానికి చెందిన వాడు కావడంతో అతడికి నాలుగేండ్లకు అయ్యే ఖర్చును తానే భరిస్తానని హరీశ్‌రెడ్డి హామీ ఇచ్చారు. కేతన్ ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం పాస్ కాగా.. మాట ప్రకారం రెండో సంవత్సరానికి కూడా ఫీజును అందజేశాడు. ఈ సందర్భంగా హరీశ్‌రెడ్డి సేవలను గ్రామస్తులు కొనియాడారు.

'ఓపెన్' కో-ఆర్డినేటర్‌గా శంకరయ్య

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 18: ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సెంటర్ నూతన కో-ఆర్డినేటర్‌గా తెలుగు విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శంకరయ్య శుక్రవారం నియమితులయ్యారు. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ అధికారులు ఈమేరకు ఆదేశాలు జారీ చేశారని కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చంద్రకాంత్, అధ్యాపకులు ప్రభాకర్‌రావు, సిద్ధు రాజు, కృష్ణ ప్రసాద్, సంతోష్, సురేశ్‌రెడ్డి, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 18: అంబేద్కర్ యువజన సంఘం కొక్కొండ గ్రామ నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా సాయిలు, ప్రధాన కార్యదర్శిగా గంగారాం, ఉపాధ్యక్షుడిగా సైదులు, కోశాధికారిగా సుదర్శన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాయకులు పద్మారావు, మహేందర్, ఎడ్ల కిషన్, శివానందం, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

లింగంపేట, అక్టోబర్18: మండలంలోని పలువురు లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయా గ్రామాలకు చెందిన 34 మందికి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్, పార్టీ లింగంపేట గ్రామశాఖ అధ్యక్షుడు ప్రసాద్‌గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, నాయకులు వంజరి ఎల్లమయ్య, మోహిద్, రాజు, నగేశ్, కొడ రవీందర్, రఫీక్, జక్సాని రవి, గులాం, భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి మండలంలో..

రామారెడ్డి, అక్టోబర్ 18: రామారెడ్డితో పాటు గోకుల్‌తండా, కన్నాపూర్, రంగంపేట్ గ్రామాల్లో పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లక్మాగౌడ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆదేశాల మేరకు చెక్కులను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చీల సాగర్, నాయకులు నామాల రవి, ఉప్పల్‌వాయి విక్కీ, బండి ప్రవీణ్, కిషన్, జుబేర్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

శుభ్రంగా ప్రకృతి వనం

లింగంపేట, అక్టోబర్18: లింగంపేటలోని పల్లె ప్రకృతి వనంలో పిచ్చి మొక్కలను తొలగించడంతో శుభ్రంగా మారింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం, కంపోస్ట్ షెడ్ల నిర్మాణాలు చేపట్టిన విషయం తెలిసిందే. కాగా.. వాటిని ప్రస్తుతం పట్టించుకోకపోవడంతో అపరిశుభ్రంగా మారాయి. లింగంపేటలోని పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం, కంపోస్టు షెడ్డు పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను శుక్రవారం తొలగించడంతో శుభ్రంగా మారి ప్రజలకు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.

పిట్లంలో నేత్ర వైద్య శిబిరం

పెద్దకొడప్‌గల్, అక్టోబర్ 18: పిట్లంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరికిషన్, సిబ్బంది 45మందిని పరీక్షించారు. ఏడుగురిని శస్త్ర చికిత్స నిమిత్తం బోధన్ లయన్స్ కంటి దవాఖానకు తరలించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కాశీరెడ్డి, కార్యదర్శి వేణుగోపాల్, బాలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన రైతులు



ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావును సన్మానిస్తున్న గాంధారి రైతులు

గాంధారి, అక్టోబర్ 18: ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావును గాంధారి రైతులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారంమర్యాదపూర్వకంగా కలిశారు. పోచమ్మ రేవు వాగుపై వంతెన నిర్మాణంతోపాటు లింగంపేట రహదారి వరకు బీటీ ఏర్పాటుకు రూ.ఐదు కోట్ల నిధులు మంజూరు చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సింగిల్ విండో డైరెక్టర్ తాడ్వాయి సంతోష్, కాలభైరవ స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సంతోష్, రైతులు గోపాల్, శ్రీనివాస్, సంతోష్ కుమార్, విఠల్, పత్తి రవి, చిలుకూర్ రవి, తాడ్వాయి నరేశ్, తాడ్వాయి సాయిలు, ఉప్పు కాశీరాం, ప్రదీప్‌కుమార్ తదితరులు ఉన్నారు.

'తడిసిన ధాన్యాన్నీ కొనుగోలు చేస్తాం..'

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 18: తడిసిన ధాన్యాన్నీ కొనుగోలు చేస్తామని కాంగ్రెస్ నాయకులు రైతులకు భరోసా ఇచ్చారు. ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ ఆవరణలో ఆరబోసిన ధాన్యాన్ని వారు శుక్రవారం పరిశీలించారు. వర్షానికి ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు కుడుముల సత్యనారాయణ, సామెల్, కుర్మ సాయిబాబు, ప్రతాప్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి, నాగం శ్రీనివాస్, దుద్దుల సాయిరాం, పడమటి సంతోష్‌కుమార్, బోనగిరి ఎల్లయ్య, అశోక్‌రెడ్డి, నాగం రాజయ్య, మామిడి రవీందర్, వినోద్‌గౌడ్ తదితరులు ఉన్నారు.